


# పైపింగ్ ఫూట్

ఈ టుటోరియల్లో మీరు ఉషా జానోమ్ పైపింగ్ ఫూట్ ఉపయోగించటం, ఈ పాదాన్ని ఉపయోగించి కుట్టులో దారాన్ని ఎలా జొప్పించాలో నేర్చుకుంటారు.










పైపింగ్ అంచులని స్టైల్ గా చేసి, వాటికి బలాన్ని జోడిస్తూనే అవి అందంగానూ చేస్తున్నాయి. సాధారణంగా దీన్ని గార్మెంట్స్ లో మరియు హోమ్ యాక్సెసరీస్లో ఉపయోగిస్తారు, సూయింగ్ ప్రాజెక్ట్స్ భిన్నమైన శ్రేణిలో దీన్ని సృజనాత్మకంగా ఉపయోగించుకోవచ్చు.

ఈ పాఠానికి మీకు అవసరమైనవి: ఉషా జానోమ్ పైపింగ్ ఫూట్, 10 X 2 ఇంచ్ ఫ్యాబ్రిక్ స్ట్రిప్, ఒక 10X10" చదరంగా ఉన్న గుడ్డముక్క, ఇక్కడ చూపినట్లు కొన్ని తాళ్లు, దారం, ఒక కత్తెర.

ఇదే పైపింగ్ ఫూట్. దీన్ని జాగ్రత్తగా చూడండి, కిందవైపు దీనికి రెండు పల్లలు ఉంటటం మీకు కనిపిస్తుంది. పైపింగ్ చేసేటప్పుడు ఇవే తాడుని పట్టుకుని కవర్ చేస్తాయి. చక్కని పైపింగ్ రావాలంటే ఏంచేయాలో ఇప్పుడు మనం ఆ సూచనలను అనుసరిద్దాం. సాధారణ ప్రెస్సర్ ఫూట్ ని తొలగించి పైపింగ్ ఫూట్ ని పెట్టాలి.

ఇప్పుడు గుడ్డముక్కని తీసుకొని, గుడ్డముక్క మధ్య తాడుని పెట్టండి, దారాన్ని పొడవుకి కట్ చేసుకోండి. పైన దారం పెట్టి గుడ్డముక్కని మడుచుకోవాలి. దానివల్ల అంచులు కలుస్తాయి. నేను చేస్తున్నట్టుగా దీన్ని గట్టిగా పట్టుకోండి, మడిచిన గుడ్డముక్కని తాడుతోపాటు పైపింగ్ ఫూట్ కింద పెట్టండి.




మీ మెషిన్ ని స్ట్రయిట్ స్టిచ్ కి సెట్ చేసుకోండి. తర్వాత కుట్టు పొడవుని 2 మరియు 3 మధ్య ఎంపిక చేసుకోండి, కుట్టు వెడల్పుని 4, 5 మధ్య పెంచుకోండి.

స్టార్ట్ ప్రెస్ చేసి కుట్టటం మొదలుపెట్టండి. తాడు గట్టిగా ఉండాలంటే మీరు గుడ్డకి పిన్ గుచ్చి కూడా కుట్టవచ్చు. సమర్ధవంతమైన, సౌకర్యవంతమైన స్థాయికి నెమ్మదిగా మెషిన్ స్పీడ్ ని పెంచండి.

మీ పైపింగ్ సిద్ధమైంది. ఎక్కువగా ఉన్న అంచులని కత్తిరించండి, తాడు, దారం ఉంటే వాటినీ కత్తిరించండి.

ఇప్పుడు పెద్ద గుడ్డముక్కని తీసుకోండి, ఇలా గుడ్డముక్క కుడివైపు అంచుకి పైపింగ్ ని పెట్టండి

పైపింగ్ ని గుడ్డమీద పెట్టి కుట్టేటప్పుడు దారం ఉన్న పైపింగ్ సులభంగా ముందుకు వెళ్ళేందుకు వీలుగా ఎడమవైపు ఉన్న గ్రూవ్ ని ఉపయోగించండి. అలాగే పైపింగ్ మీద కుట్టిన వరుస వెంటే సూదిని ఎడమవైపు ఉండేలా అలైన్ చేసుకోవాలి.

ఇప్పుడు కుట్టు వెడల్పుని 2.5 కి తగ్గించి కుట్టటం మొదలుపెట్టాలి. తరువాత బెటర్ ఫినిష్ కోసం నేను చేస్తున్నట్టు మీరూ అంచువెంట కుట్టేందుకు గుడ్డ కింద పైపింగ్ ని మడవాలి. స్టిచ్ విత్ ని 4 కి పెంచి కుట్టటం మొదలుపెట్టాలి.

ఇది మీ ఫినిషింగ్ కి అందాన్ని తెస్తుంది.

మీరు పైపింగ్ ని ఎన్నో రకాల సూయింగ్ ప్రాజెక్ట్స్ లో అలంకారానికి ఉపయోగించుకోవచ్చు, అలాగే హెమ్ లైన్స్, నెక్ లైన్స్ ని మెరుగుపరిచేందుకు, ఇంకా మీ ఔట్ ఫిట్ అందాన్ని పెంచాలనుకున్న వాటి అన్నిటికీ దీన్ని జోడించవచ్చు. యాక్సెసరీస్, ఆర్ట్ ప్రాజెక్ట్స్, క్విల్ట్స్ వగైరా వంటి వాటికి పైపింగ్ తో అదనపు అంచుపెట్టి చూడండి. మరింకెందుకాలస్యం, చక్కని ఫినిషింగ్ కోసం ప్రాక్టిస్ మొదలుపెట్టి అదరగొట్టండి.